మత్తు మాఫియాపై టీజీన్యాబ్ నిఘా!

- గోవా టూ హైదరాబాద్ లింకుల ఛేదన
- హవాలా రూపంలో రూ.150 కోట్లు నైజీరియాకు..
- వివరాలు వెల్లడించిన టీజీన్యాబ్ డైరెక్టర్ సందీప్‌శాండిల్య

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ మాఫియాపై తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో (టీజీన్యాబ్) దాడులు చేపట్టి, భారీగా డ్రగ్స్, నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఆశాఖ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల జరిపిన దాడులు, స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలను ఆయన శనివారం మీడియాకు వెల్లడించారు. కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు తాగి 90మందికి పైగా దవాఖానలో చేరిన ఘటనపై స్పందించిన టీజీ న్యాబ్.. నిజామాబాద్ జిల్లాలోని 104గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. యువతకు క్రీడాసామగ్రి పంపిణీ చేసి, డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములను చేశామని పేర్కొన్నారు. రెండు డ్రగ్స్ తయారీ కేంద్రాలపై సోదాలు చేపట్టి, భారీగా అల్ఫాజోలం స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. గోవాలోని పర్రా ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టి 'లివియో' అనే పెడ్లర్‌ను పట్టుకుని, అతని వద్ద కొకైన్, ఎండీఎంఏ, రూ.2 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. పెడ్లర్ ద్వారా హైదరాబాద్, బెంగళూరు, కేరళలోని 40మందికి పైగా డ్రగ్స్ సరఫరా అయినట్టు గుర్తించి.. వారి కోసం వేట మొదలు పెట్టినట్టు సందీప్‌శాండిల్య వివరించారు.

పబ్‌ల డీజేలపై ప్రత్యేక దృష్టి..

డీజే ఆపరేటర్లపై టీజీన్యాబ్ ప్రత్యేక దృష్టి సారించిందని సందీప్ శాండిల్య తెలిపారు. ఈ క్రమంలో కాకర్లమూడి స్వదీప్ అలియాస్ డీజే స్వాడ్ అనే డీజే.. హైదరాబాద్‌లో సంపన్నులైన యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చినట్టు గుర్తించామని వెల్లడించారు. అతడు గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చేవాడని పేర్కొన్నారు. థానేలో ఉండే డీజే వన్స్ రక్కర్ కూడా గోవా, బెంగళూరు, విదేశాల్లో ప్రదర్శనలు ఇస్తూ.. డ్రగ్స్ సరఫరాకు పాల్పడుతున్నట్టు తమ విచారణలో వెల్లడైందని వివరించారు. ఇటీవల గోవాలో దాడులు చేపట్టి రూ.1.64కోట్ల విలువైన డ్రగ్స్, రూ.50లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. ఉత్తమ్‌సింగ్, రాజుసింగ్, మహేందర్ ప్రసాదే ఆధ్వర్యంలో హవాలా మార్గంలో ప్రతి రెండురోజులకు రూ.50లక్షల లావాదేవీలు జరుగుతున్నట్టు గుర్తించామని పేర్కొన్నారు. నిరుడు నైజీరియా బ్యాంకుల్లోకి రూ.150 కోట్లకుపైగా లావాదేవీలు జరిగినట్టు సందీప్ శాండిల్య వెల్లడించారు.

కొరియర్ సర్వీసులతో మోసాలు

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా కొరియర్ సర్వీసుల పేరుతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, ప్రజలు వీటిపై జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖాగోయెల్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. బ్లూడార్ట్ వంటి ప్రముఖ కొరియర్ సంస్థల పేరుతో ఇటీవల మోసాలు పెరిగినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. మనం కొరియర్ చేయకపోయినా, మనకు ఎవరూ కొరియర్ పంపకపోయినా.. కొరియర్ వచ్చిందని ముగ్గులోకి దింపుతారని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదని సూచించారు. *21* ఫోన్ నంబర్#వంటి కోడ్‌లతో డయల్ చేయవద్దని కోరారు. సైబర్ మోసాలకు గురైతే.. 1930కు కాల్ చేయాలని సూచించారు.

డాక్టర్ రఘురాంకు ప్రతిష్ఠాత్మక అవార్డు

70ఏండ్ల మంగళూరు కేఎంసీ చరిత్రలో ఇదే తొలిసారి

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని కిమ్స్-ఉషాలక్ష్మీ సెంటర్‌ఫర్ బ్రెస్ట్ డిసీజెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పీ రఘురాం ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్నారు. శుక్రవారం సాయంత్రం మంగళూరులోని టీఎంఏపై ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ప్లాటినం జూబ్లీ కళాశాల దినోత్సవ వేడుకల సందర్భంగా మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎంఎహెచ్ఇ) ప్రొఫెసర్.చాన్స్‌లర్ హెచ్ ఎస్ బల్లాల్ ఈ అవార్డును ఆయనకు అందజేశారు. మంగళూరులోని కస్తూర్బా మెడికల్ కళాశాల 70ఏండ్ల చరిత్రలో తొలిసారిగా 'విశిష్ట పూర్వ విద్యార్థి' అవార్డు పొందిన తొలి వైద్యుడిగా అరుదైన ఘనత సాధించారు. తనకు ఈ అవార్డు రావడం పట్ల డాక్టర్ రఘురాం హర్షం వ్యక్తంచేశారు.

స్వస్తవ క్యాన్సర్ కేర్ కార్యదర్శికి 'హెచ్ఎంఏ' అవార్డు

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): క్యాన్సర్ అవగాహన, ఆరోగ్య సంరక్షణ నిర్వహణ రంగంలో అందిస్తున్న సేవలకు స్వస్తవ క్యాన్సర్ కేర్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ వాసుదేవ్ చతుర్వేదికి శనివారం హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతిష్ఠాత్మకమైన 'బెస్ట్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ప్రదానం చేసింది. డాక్టర్ చతుర్వేదికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఐదు దశాబ్దాలకు పైగా అనుభవమున్నది. ఆయన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో కార్పొరేట్ అఫైర్స్, స్ట్రాటజిక్ అలయన్స్ వైస్ ప్రెసిడెంట్, కిమ్స్ హాస్పిటల్‌లో వైస్ ప్రెసిడెంట్‌తో సహా పలు కీలక పదవులు నిర్వహించారు. 2017లో స్వస్తవ క్యాన్సర్ కేర్ సంస్థను స్థాపించారు. యువత, మహిళల్లో ముందస్తు గుర్తింపు, క్యాన్సర్ నివారణపై దృష్టి సారించి ఆ దిశగా డాక్టర్ చతుర్వేది కృషి చేస్తున్నారు.

ఓపెన్‌స్కూల్ పరీక్షల ఫలితాల విడుదల

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వార్షిక పరీక్షల ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఏప్రిల్ 20 నుంచి మే 26వరకు ఈ పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఫలితాలను www. telangana open school.org. వెబ్‌సైట్‌లో ఉంచారు. మహిళలు పదో తరగతిలో 63.97%, ఇంటర్‌లో 63.41% పాస్ అయ్యారు. పురుషులు పదోతరగతిలో 53.24%, ఇంటర్‌లో 57.49% ఉత్తీర్ణులయ్యారు. పదో తరగతిలో 28,547 మంది పరీక్షలు రాయగా, 16,443 (57.60)% ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్‌లో 41,051 మంది పరీక్షలు రాస్తే, 24,538 (59.77%) పాస యయ్యారు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఈనెల 12 నుంచి 18 వరకు ఫీజు చెల్లించవచ్చునని తెలిపారు.

ఇంటర్ గడువు 15 వరకు పొడిగింపు

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): గురుకుల ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాల గడువును 15వ తేదీ వరకు పొడిగించినట్టు సొసైటీ కార్యదర్శి వర్షిణి శనివారం ప్రకటనలో తెలిపారు. మొదటి విడత జాబితాలో సీటు పొందిన విద్యార్థులు శనివారం లోగా ప్రవేశాలు పొందాలని తొలుత గడువు విధించారు. ఇప్పుడు మరో 8 రోజులపాటు పెంచారు.

ఫిట్‌నెస్‌లేని స్కూల్ బస్సులపై చర్యలు

- వాహనాల నిర్వహణ బాధ్యత ఆయా యాజమాన్యాలదే
- ట్రాన్స్‌పోర్టు జాయింట్ కమిషనర్ ఎం చంద్రశేఖర్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ) : ఈనెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులను రవాణా చేసే విద్యాసంస్థల వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలని రవాణాశాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,677 విద్యాసంస్థల బస్సులు ఉంటే ఇప్పటి వరకు 17,020 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 8,657 బస్సులు కూడా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. 15 ఏండ్లు దాటిన విద్యాసంస్థల బస్సులు ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై తిరగొద్దని పేర్కొన్నారు. ఆ వాహనాల్లో విద్యార్థులను రవాణా చేస్తే సీజ్ చేయడమే కాకుండా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాసంస్థల వాహనాల నిర్వహణ బాధ్యత ఆయా యాజమాన్యాలదే అని తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను తీసుకొని వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని అన్ని జిల్లాల రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

1,000 గ్రామాల్లోనే కంప్యూటర్లు!

- ఒక్క కంప్యూటర్ కొనని రేవంత్ సర్కారు
- 92% గ్రామాల్లో ఇంటర్నెట్ వసతి కరువు
- నీరుగారుతున్న ఈ-పంచాయతీ లక్ష్యం

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఈ -పంచాయతీల లక్ష్యం నీరుగారుతున్నది. ప్రతి గ్రామానికీ ఈ-గవర్నెన్స్ ఆశయం చతికిల పడింది. గ్రామీణ ప్రజలకు పలు సేవలను పారదర్శకంగా, సమర్థంగా అందించడం కోసం ఈ-పంచాయతీ పోర్టల్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. గ్రామీణ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, తమ గ్రామంలోనే డిజిటల్ కేంద్రాల ద్వారా అవసరమైన సేవలు పొందాలని నిర్దేశించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాటి నుంచి ఒక్క పంచాయతీకి కూడా కొత్త కంప్యూటర్ సమకూర్చకపోవడంతో డిజిటల్ పంచాయతీ పాలన పడకేసింది. ప్రతి సర్టిఫికెట్ కోసం ప్రజలు మండలకేంద్రానికి పరుగులు తీయాల్సి పరిస్థితి ఏర్పడుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 12,777 గ్రామ పంచాయతీలు ఉండగా, వీటిల్లో 1,000 గ్రామ పంచాయతీల్లోనే కంప్యూటర్లు ఉన్నాయి.

ఆన్‌లైన్ సేవలు ఇలా..

ఇంటి నిర్మాణ అనుమతులు, ఆస్తి రిజిస్ట్రేషన్, జనన-మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, ఇంటి పన్ను, వాణిజ్య లైసెన్స్‌లు వంటి సేవలను ఈ-పంచాయతీ పోర్టల్ ద్వారా అందిస్తున్నారు. 92% గ్రామాల్లో కంప్యూటర్లు, ఇంటర్నెట్ వసతి కల్పించకపోవడంతో ప్రజలు పౌర సేవలకు మండలకేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. ఈ-పంచాయతీ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ లేకపోవడం వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్‌లో తప్పులను సరిచేయడం కష్టంగా ఉన్నది. గత ప్రభుత్వం నాన్-ప్రాపర్టీ బుక్‌లో ఇండ్లు, వ్యవసాయేతర భూముల వివరాలను నమోదు చేయించినప్పటికీ, సాంకేతిక లోపాలు ఈ ప్రక్రియను జఠిలం చేస్తున్నాయి. రేవంత్ సర్కారు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో స్వీకరిస్తున్నది. ప్రతి గ్రామానికీ ఈ-గవర్నెన్స్ లేకపోవడంతో మండలకేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలను ఆశ్రయించాల్సి వస్తున్నది.

రైల్వే రన్నింగ్ స్టాఫ్‌కు కొత్త విశ్రాంతి రూల్స్

న్యూఢిల్లీ, జూన్ 7: వివిధ రైల్వే జోన్లు, డివిజన్లలో ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న పద్ధతులను ఏకతాటిపైకి తీసుకువస్తూ రైలు సిబ్బంది(రన్నింగ్ స్టాఫ్) కోసం కొత్త ఔట్‌స్టేషన్ విశ్రాంతి నిబంధనలను రైల్వే శాఖ శనివారం ప్రకటించింది. అయితే వీటిని ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్(ఏఐఎల్ఆర్ఎస్ఏ) వ్యతిరేకించింది. ఇది చట్ట వ్యతిరేక ఉత్తర్వుగా రైల్వే బోర్డుకు రాసిన లేఖలో అసోసియేషన్ అభివర్ణించింది. మంత్రిత్వ శాఖ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ఇది ఉల్లంఘిస్తోందని పేర్కొంది. భారతీయ రైల్వేలలో రన్నింగ్ స్టాఫ్ కోసం ఆరు రకాల ఔట్ స్టేషన్ విశ్రాంతి నిబంధనలు అమలులో ఉన్నాయని, అయితే వీటిని ఏకతాటిపైకి తెచ్చేందుకు కొత్త నిబంధనలు తీసుకువచ్చినట్లు సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ జనరల్ మేనేజర్‌ను ఉద్దేశిస్తూ జూన్ 3న జారీ చేసిన సర్క్యులర్‌లో రైల్వే శాఖ పేర్కొంది.

ప్రాణాలు తీస్తున్న డస్టింగ్ చాలెంజ్

అమెరికాలో 19 ఏండ్ల యువతి మృతి

వాషింగ్టన్, జూన్ 7: ఇండ్లల్లో వినియోగించే క్లీనర్స్ వాసన పీల్చే 'డస్టింగ్ చాలెంజ్' పలువురి ప్రాణాలు తీస్తున్నది. సోషల్ మీడియాలో ఫేమస్ కావడం కోసం అమెరికాలో ఈ డస్టింగ్ చాలెంజ్ ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. అమెరికాలో 19 ఏండ్ల యువతి రెన్నా రూర్కీ ప్రాణాలు కోల్పోయింది. కీ బోర్డు క్లీనర్ వాసన పీల్చిన రూర్కీ కార్డియాక్ అరెస్టుకు గురైంది. తల్లిదండ్రులు ఆమెను హుటాహుటిన దవాఖానకు తరలించారు. ఐసీయూలో నాలుగు రోజులు చికిత్స చేసినప్పటికీ..ఆమె ప్రాణాలు నిలువలేదు.

మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'?

వాషింగ్టన్, జూన్ 7: అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత, ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.

మస్క్.. మా దేశానికి రండి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో తీవ్ర విభేదాలు ఏర్పడిన క్రమంలో ఎలాన్ మస్క్‌కు రష్యా ఒక ఆఫర్ ఇచ్చింది. కావాలనుకుంటే మస్క్ తమ దేశంలో రాజకీయ ఆశ్రయం పొందవచ్చునని రష్యన్ చట్టసభ సభ్యుడు, అంతర్జాతీయ వ్యవహారాలపై స్టేట్ డుమా కమిటీ (రష్యన్ ఫెడరేషన్ కమ్యూనిస్ట్ పార్టీ(మొదటి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి నోవికోవ్ ఆహ్వానించారని రష్యాన్ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.

భద్రాచలంలో యువకుడి దారుణ హత్య

పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితులు

భద్రాచలం, జూన్ 7: భద్రాద్రి జిల్లా భద్రాచలంలో శనివారం ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన చోటుచోసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాచలంలోని ఏఎస్ఆర్ కాలనీకి చెందిన కణితి సతీశ్ (24) ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ కాలనీకి చెందిన కొందరు యువకులతో గ్యాంగ్ ఏర్పాటుచేసుకున్నాడు. అదే పట్టణంలో జగదీశ్ కాలనీకి చెందిన గంజి సాయిరాం ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు కండక్టర్‌గా, క్లీనర్‌గా పనిచేస్తూ మరికొందరు యువకులతో కలిసి గ్యాంగ్‌ను ఏర్పాటుచేసుకున్నాడు. రెండేళ్ల క్రితం వినాయక నిమజ్జనం సందర్భంగా ఈ రెండు గ్యాంగ్‌లు ఘర్షణ పడ్డాయి. అప్పటి నుంచీ వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వారం రోజుల క్రితం సాయిరాం గ్యాంగ్‌లోని ఓ యువకుడిని సతీశ్ గ్యాంగ్‌లోని ఓ యువకుడు బెదిరించాడు. దీంతో కోపోద్రిక్తుడైన సతీశ్..ట్రావెల్స్ వద్దకు వెళ్లి సాయిరాంను హెచ్చరించారు. తమ కార్యాలయం వద్దే తనను హెచ్చరించడాన్ని అవమానంగా భావించిన సాయిరాం.. తన గ్యాంగ్‌తో కలిసి సతీశ్‌ను అంతం చేసేందుకు ప్లాన్ చేశాడు. శనివారం సాయిరాం తన గ్యాంగ్ సభ్యులతో సతీశ్ ఇంటికి వచ్చాడు. సతీశ్‌ను బయటకు పిలిపించి మాట్లాడుతూనే.. అప్పటికే తెచ్చుకున్న కత్తులతో విచక్షణారహితంగా పొడిచారు. అడ్డుకోబోయిన సతీశ్ సోదరురు రమణపై దాడి చేశాడు. రక్తపు మడుగులో ఉన్న సతీశ్, గాయపడిన రమణను స్థానికులు పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సతీశ్ ప్రాణాలు విడిచాడు. రమణ కోలుకుంటున్నాడు. ప్రధాన నిందితుడు సాయిరాం, అతడి గ్యాంగ్‌లోని 15 మంది సభ్యులు భద్రాచలం పోలీసుల ఎదుట లొంగిపోయారు.

ఇక కఠినంగా ఆధార్ తనిఖీ

న్యూఢిల్లీ, జూన్ 7:యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా రూపొందించిన ఆధార్ అప్లికేషన్‌ను ఉపయోగించి రియల్ టైమ్‌లో ప్రయాణికుల ఆధార్ ఐడీలను టికెట్ చెకింగ్ సిబ్బంది ధ్రువీకరిస్తారని రైల్వే శాఖ శనివారం అన్ని జోన్లకు పంపిన ఓ అధికారిక వర్తమానంలో తెలియచేసింది. దేశంలో చట్ట విరుద్ధంగా నివసిస్తున్న వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డులను ఉద్యోగాలు, ప్రయాణాలతోసహా వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. ఆధార్ కార్డును ఉపయోగించి ఒక వ్యక్తి పేరుతో మరో వ్యక్తి ప్రయాణించడం వంటి నేరాలను అరికట్టేందుకు ఐడీలను తనిఖీ చేసే యంత్రాంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు పేర్కొంది. నకిలీ ఆధార్ కార్డులతో ప్రయాణించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించింది.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00, 2.30, 6.00, 9.30
SVC శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్నూల్ 11.15,2.30,6.15,9.30
SVC శివశక్తి 70 ఎంఎంఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోషనగర్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం 70 ఎంఎంఎ/సి - మల్కాజ్‌గిరి 6.00,9.00PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.20,7.30,10.50 తమిళ్: 10.15,1.50,4.25,7.50,10.35
CCPL - మల్కాజ్‌గిరి 9.30,12.40,4.10,7.40,11.10 తమిళ్: 7.30,11.00
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.20,12.40,4.30,7.10,10.25 తమిళ్: 10.15,3.55,10.35
ఐపిఆర్ - కూకట్‌పల్లి 10.00, 1.15, 4.30, 7.45, 11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.25, 12.40, 4.20, 7.35, 11.15
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.30,12.40.4.10,7.40, 11.10 తమిళ్: 7.45
ఎఎంబి - గచ్చిబౌలి 9.45, 12.50, 4.15,7.20, 10.35 తమిళ్: 9.35,1.00,4.05,7.30,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 1.15,7.35,10.45 తమిళ్: 10.00, 4.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.45,10.55 తమిళ్: 1.35,7.50
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.40,11.00 తమిళ్: 7.40 హిందీ: 4.05
మీరజ్ సినిమాస్ - విడిఏఎల్ 9.40, 1.00, 4.20, 7.40, 11.00
ఏషియన్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 11.10,1.20,4.25,7.30,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10, 12.45, 4.10, 7.35,11.00
సుధ - శాలిబండ 9.30,12.40.11.10 తమిళ్: 7.50, హిందీ: 7.40
మీరజ్ సినిమాస్ - చంద్రానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15, 2.15, 6.30, 9.30
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 9.20, 12.45, 4.10, 7.35, 11.00 తమిళ్: 10.45,4.50,7.50,10.40
టిఎన్ఆర్ - కొంపల్లి 9.00,12.10,4.00,7.30,10.40 తమిళ్: 9.40,12.45,4.15,7.45,11.15
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,2.30,6.00,9.20
PVR గలేరియా - పంజాగుట్ట 9.10,12.35, 4.00, 5.00, 7.25,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.40,1.00,4.20,7.40,11.00
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.15,7.30,10.45 తమిళ్: 9.30, 12.45, 4.00, 7.15,10.30
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 9.45, 11.15,1.10,3.40,7.15,10.40
వినాక్స్ - బంజారాహిల్స్ 10.00,2.00,3.50,7.20,10.50
లక్ష్మినరసింహ - మియాపూర్ 9.40, 1.00, 4.20, 7.40, 11.00
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15, 2.00, 6.00, 9.15
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 9.45,11.10,1.10,4.25, 7.20,10.45
బి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.40.1.05,4.20,7.2010.50 తమిళ్: 10.30,7.10
ఎం.ఎ.మాల్ - కాచిగూడ 9.20,12.50, 4.10,7.10, 10.40, హిందీ: 10.10,10.20
ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,9.30,12.45,4.00,7.15, 10.30,11.00 తమిళ్: 12.15
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00, 2.30, 4.30, 7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10, 2.35,4.05, 7.30, 10.55
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,1.15,4.00,7.25,10.50
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,1.40,4.10,7.35,11.00
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.20,1.25,4.25,7.30,10.30
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.00,1.15,4.20,7.30,10.40
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.00,1.10,4.20,7.30,10.40
లులు మాల్ - కూకట్‌పల్లి 9.30,12.35,4.05,11.05 తమిళ్: 7.35
ఎఎంఆర్ - మౌలాలి 12.45,4.00,7.15,10.30 తమిళ్: 9.00, 12.15,3.30,6.45,10.00
జెపి ఎ/సి - చందానగర్ 10.40,4.25,10.40PM
ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
ఏషియన్ జ్యోతి 70 ఎంఎం ఎ/సి- ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి- బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
వీఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్ 11.15,2.45,6.15,9.45
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి -కాటేదాన్ 11.30,2.15,6.30,9.30
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సాయి పూజ 70 ఎంఎం ఎ/సి -సూరారం 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70 ఎంఎం ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎంఎం ఎ/సి -ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
తాక్కూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
శ్రీ కృష్ణ 70 ఎంఎం ఎ/సి -ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.30,2.50,6.50,10.20
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

BLOCKBUSTER నేడే చూడండి
SVM SRI VEDAKSHARA MOVIES
RANGAPURAM RAGHAVENDRA MURALI KRISHNA CHINTALAPATI presents
AFTER SUPER HITS OF MAD KOM MAD #Single
UNSTOPPABLE HERO NARNE NITHIN IN & AS
సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00 AM, 2.00, 6.00, 9.00PM
రాజధాని 70 ఎంఎం ఏ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.30 AM, 6.30 PM
తాక్కూరి కాంప్లెక్స్ ఎ/సి - ఇసిఐఎల్ 2.15, 9.15 PM
ఎఎంబి - గచ్చిబౌలి 1.05, 10.35 PM
మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,7.50PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 3.30,8.30PM
ప్ర